27-07-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - ఎటువంటి వికర్మలు చేసి దాచి పెట్టకూడదు, అలా దాక్కుని సభలో కూర్చునేవారిపై చాలా దండన పడుతుంది కావున అప్రమత్తంగా ఉండండి, వికారాలు అనే కఠినమైన పొరపాట్లు ఎప్పుడూ జరుగకూడదు"

ప్రశ్న:- ఏ లక్ష్యాన్ని ఎదురుగా పెట్టుకుంటూ పురుషార్థంలో సదా ముందుకు వెళ్తూ ఉండాలి?

జవాబు:- లక్ష్యము ఏమిటంటే - మనం సుపుత్రులైన పిల్లలుగా అయి మాతా-పితల సింహాసనాధికారులుగా అవ్వాలి. ప్రతి అడుగులోనూ ఫాలో ఫాదర్ చేయాలి. కుల కళంకితులుగా అయ్యేటటువంటి నడవడికను నడవకూడదు. ఇటువంటి సుపుత్రులైన పిల్లలు స్వయాన్ని యాత్రికులుగా భావిస్తూ సదా యాత్రలో తత్పరులై ఉంటారు. యాత్రికులు యాత్రలో ఎప్పుడూ పతితులుగా అవ్వరు, ఒకవేళ ఎవరైనా వికారాలకు వశమైనట్లయితే ముక్కలు-ముక్కలుగా అయిపోతారు, సర్వనాశనమైపోతారు. అప్పుడిక చాలా దుఃఖితులుగా అవుతారు.

పాట:- బాల్యపు రోజులను మర్చిపోరాదు... (బచ్పన్ కే దిన్ భులా న దేనా...)

ఓం శాంతి. ఈ పాట పిల్లల కొరకే ఉంది. మమ్మా-బాబా అని అంటూ మళ్ళీ వికారాలలోకి వెళ్ళినట్లయితే ఇక మరణించారని భావించండి. ఈ గమ్యంలో చాలా జాగ్రత్తగా నడవాలి. నేను ఆ పరమపిత పరమాత్ముని సంతానాన్ని మరియు విచిత్రుడను. వాస్తవానికి నేను అక్కడ ఉన్నప్పుడు నాకు ఏ చిత్రమూ లేదు. మళ్ళీ చిత్రాన్ని తీసుకొని 84 జన్మలను అనుభవించి ఇప్పుడు నేను ఈశ్వరుడు దత్తత తీసుకోబడ్డ సంతానంగా అవుతాను. ఈశ్వరుని ద్వారా దత్తత తీసుకోబడిన సంతానంగా నిశ్చయము చేసుకొని మళ్ళీ ఒకవేళ వికారాలలోకి వెళ్తే మరణిస్తారు. తండ్రి సుఖాన్ని ఇచ్చేవారు కూడా అలాగే ధర్మరాజు ద్వారా లెక్కలను కూడా పూర్తిగా తీసుకుంటారు అనైతే అర్థం చేసుకున్నారు. తండ్రి దుఃఖాన్ని ఇవ్వరు. వారు సుఖదాత కానీ బాబా ఏమని అర్థం చేయించారంటే - ఏ విధంగానైతే గవర్నమెంట్ ఉంటుందో, గవర్నమెంట్ తో పాటు ధర్మరాజు అనగా చీఫ్ జస్టిస్ (పెద్ద జడ్జి) కూడా ఉంటారు, ఇదీ అంతే. వారు పరస్పరంలో ప్రతిజ్ఞ చేయిస్తారు కదా. ఇక్కడ స్వయంగా భగవంతుడే ఈ విధంగా చెప్తారు - ఒకవేళ మీరు వికారాలలో పడిపోయి పతితులుగా అయి అది చెప్పలేదంటే 100 రెట్ల శిక్ష పడుతూ ఉంటుంది. తండ్రికి పిల్లలుగా అయ్యి మళ్ళీ ఒకవేళ దాక్కుని నరకానికి ద్వారంగా అయ్యి, మళ్ళీ బాబాకు సమాచారాన్ని ఇవ్వకపోతే పూర్తిగా మరణిస్తారు, అప్పుడిక ఎంత పురుషార్థం చేసినా కానీ విజయాన్ని పొందలేరు. బాబా సూచనను ఇస్తున్నారు. ఇలా దాచి పెట్టే పిల్లలు చాలా మంది ఉన్నారు. వికారాలలోకి వెళ్ళడం పెద్ద పాపము. దాచి పెట్టారంటే మరణించినట్లే. దీని కన్నా పిల్లలుగా అవ్వకపోవడమే మంచిది. పిల్లలు ఎవరైనా కుపుత్రులుగా ఉంటే తండ్రి - ఈ కొడుకు ఉండే కన్నా చనిపోవడమే మంచిది అని అంటారు. బాబాకు ఏమైనా తెలుస్తుందా అని ఎవరూ భావించకండి. అయితే, ఈ బాబా (బ్రహ్మా బాబా) బాహర్యామి, వీరికి తెలియదు. కానీ ఆ బాబాకు మంచి రీతిలో తెలుసు. నేను సుఖాన్ని ఇవ్వాలి అని తండ్రి అంటారు. శిక్షలైతే ప్రతి ఒక్కరి నడవడిక అనుసారంగా లభిస్తాయి. బాబా అందరికీ తెలియజేస్తారు. అందులోనూ స్త్రీలు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎప్పుడూ అబద్ధాలు చెప్పకూడదు. బాబా పురుషుల కన్నా స్త్రీలపై ఎక్కువగా దయార్ద్ర హృదయులై ఉంటారు ఎందుకంటే స్త్రీలు చాలా విసిగించబడతారు. తండ్రి వచ్చి మాతలపై కలశాన్ని పెడతారు, కావున మాతలపై పెద్ద బాధ్యత ఉంది. బాబా ఎంతైతే వికారాల గురించి చెప్తారో అంతగా క్రోధం గురించి చెప్పరు. వాస్తవానికి పతితులు ఎవరూ ఈ సభలో కూర్చోలేరు. అప్పుడప్పుడు పతితులను కూడా కలవాల్సి వస్తుంది. గొప్ప వ్యక్తులు ఎక్కువ పతితులుగా ఉంటారు ఎందుకంటే వారి వద్ద ధనం ఉంటుంది కదా, కావున - వివస్త్రగా అవ్వడం నుండి రక్షించండి అని మాతలే పిలిచారు. అందరూ దుఃఖితులుగా ఉన్నారు. మాతల పిలుపును విని తండ్రి వస్తారు. మాతలు చాలా జాగ్రత్తగా ఉండాలి. పుష్యరాగము, ఇంద్రనీలము... అన్న పేర్లు కూడా మాతలకే ఉన్నాయి.

బాబా అప్రమత్తం చేస్తారు - ఇక్కడ అసురుల నుండి దేవతలుగా తయారుచేయడం జరుగుతుంది. అసురులు అని పతితులను అంటారు. ఇదంతా పతిత ఆసురీ ప్రపంచము. పతిత ప్రపంచంలో పావనమైనవారు ఎవరూ ఉండలేరు. సన్యాసులు దేవతల వలె పావనమైనవారు కాదు అని వారి గురించి అర్థం చేయించారు. వారు ఉండడము పతిత ప్రపంచంలో ఉంటారు. అందులోనూ వారు నివృత్తి మార్గానికి చెందినవారు. సత్యయుగంలోనైతే అందరూ పవిత్రులుగా, సంపూర్ణ నిర్వికారులుగా ఉండేవారు. ఇక్కడకు మీరు సంపూర్ణ పావనులుగా అయ్యేందుకు వచ్చారు ఎందుకంటే ఇది

సంపూర్ణ పతిత ప్రపంచము. ఒక్కరు కూడా పావనమైనవారు లేరు. త్రేతాయుగానికి రెండు కళలు తక్కువ అని అంటారు. సత్యయుగంలో 16 కళలు ఉంటాయి, త్రేతాలో రెండు కళలు తగ్గిపోతాయి. వాస్తవానికి త్రేతాయుగాన్ని స్వర్గము అని అనరు. స్వర్గము అంటేనే సత్యయుగము. పిల్లలైన మీరు సత్యయుగం కోసం ఏర్పాట్లు చేసుకోవాలి. వికారాలలో పడిపోయినట్లయితే స్వర్గంలోకి రాలేరు. ముఖ్యమైన విషయం ఏమిటంటే - పతితులుగా అవ్వకూడదు. శివబాబాకైతే తెలుసు కదా కానీ ఒక్కొక్కరినీ ఎంతని అడుగుతూ ఉంటారు. అపవిత్రులుగా అయ్యి దాచి పెట్టినట్లయితే చాలా-చాలా కఠినమైన శిక్షలు అనుభవించాల్సి వస్తుంది. ట్రిబ్యునల్ (న్యాయ సభ) కూర్చుంటుంది మరియు ఈ బాబా కూడా కూర్చుంటారు. ధర్మరాజు కూడా కూర్చుంటారు. అప్పుడు ధర్మరాజు చెప్తారు - నీవు ఫలానా సమయంలో వికారాలలోకి వెళ్ళావు మళ్ళీ సభలోకి వచ్చి కూర్చున్నావు, దాని గురించి చెప్పలేదు, ఇప్పుడు శిక్షలు అనుభవించు. అందుకే బాబా అంటారు - చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎప్పుడూ వికారాలలోకి వెళ్ళి మళ్ళీ ఇక్కడకు వచ్చి కూర్చోవడానికి లేదు. ఈ విధంగా ఎంతో మంది సెంటర్లలోకి వచ్చి కూర్చుంటారు. బాబాకు తెలుసు - ఒకవేళ కూర్చోవద్దు అని అంటే ఏదో ఒక సమయంలో మళ్ళీ అసురులుగా అయ్యి విఘ్నాలు కలిగిస్తారు. ద్రోహులుగా అవుతారు. హంగామా చేయడం మొదలుపెడతారు. దీనిని - పతిత రాజ్యము, ముళ్ళ ప్రపంచము అని అంటారు. రాజు-రాణి అయితే లేరు. పెద్ద మినిస్టర్లు ఎలా ఉంటే ప్రజలు అలానే ఉంటారు. వారు ఈ విషయాలను అర్థం చేసుకోరు. సత్యమైన బాబాతో సత్యంగా ఉండాలి. సత్యమైన హృదయాన్ని చూసి స్వామి సంతోషపడతారు. బుద్ధి తాళాన్ని తెరుస్తారు. సత్యమైన హృదయం లేకపోతే తాళం తెరవరు. అప్పుడిక వాడిపోతూ ఉంటారు. విఘ్నాలు కలుగుతూ ఉంటాయి, అందుకే బాబా అర్థం చేయిస్తారు. ఇంద్రప్రస్థంలో అసురులు వచ్చి దాక్కుని కూర్చునేవారు అని శాస్త్రాల్లో కూడా వ్రాయబడి ఉంది. ఇక్కడ మరియు సెంటర్లలో అలాగే వచ్చి కూర్చుండిపోతారు. ఏముందో చూద్దాము అని అనుకుంటారు, వచ్చి కన్యలను చూస్తారు. చంచలత్వంతో వ్యవహరిస్తారు.

ఇప్పుడు అనంతమైన తండ్రి వచ్చి పిల్లలకు అర్థం చేయిస్తారు, ప్రపంచానికి ఇది తెలియదు. భగవంతుడు స్వయం జ్ఞానసాగరుడు, వారు కూర్చొని అర్థం చేయిస్తారు. ఆ తండ్రినే స్మృతి చేయాలి ఎందుకంటే ఇప్పుడు తిరిగి వెళ్ళాలి. ఇప్పుడు మీరు స్మృతి యాత్రలో ఉన్నారు. తీర్థయాత్రలలో ఎప్పుడూ ఎవరూ వికారాలలోకి వెళ్ళరు. ఇది సుదీర్ఘమైన యాత్ర. ఎప్పటివరకైతే జీవిస్తారో అప్పటివరకు యాత్రలో ఉంటారు. యాత్రలో వెళ్తూ-వెళ్తూ వికారాలలో పడిపోయినట్లయితే ముక్కలు-ముక్కలుగా అయిపోతారు. మేము యాత్రలో ఉన్నాము, వికారాలలోకి వెళ్ళకూడదు - అన్నది గుర్తుంచుకోవాలి. ఈరోజుల్లో ప్రపంచం చాలా అశుద్ధంగా ఉంది. తీర్థ స్థానాల్లో కూడా పండాలు చాలా అశుద్ధంగా ఉంటారు. బాబా చాలా అనుభవజ్ఞులు. కావున తండ్రి వచ్చి అందరికన్నా ఎక్కువగా కన్యలను మరియు మాతలను ఉన్నతంలోకి తీసుకొస్తారు. జగదంబ, శక్తి సైన్యము అన్న పేరు మహిమ చేయబడింది. బాబా అర్థం చేయిస్తారు, మనం ఎటువంటి కర్మలను చేస్తామో మనల్ని చూసి ఇతరులు చేస్తారు అనేది గుర్తుంచుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ బి.కే.లలోనే ఏవైనా వికారాలు, దేహాభిమానము లేక లోభము మొదలైనవి ఉన్నట్లయితే సేవ చేయలేరు. అప్పుడు వారు ఫెయిల్ అయిపోతారు, జిజ్ఞాసువులు అసంతుష్టమవుతారు. బ్రహ్మాకుమారీ మంచిగా ఉన్నట్లయితే తప్పకుండా దుకాణాన్ని బాగా నడుపుతారు. ఎవరైతే మంచి సేవను చేస్తారో వారు మహారాజు-మహారాణిగా అవుతారు. తక్కువ సేవ చేస్తే మహారాజు-మహారాణులకు దాస-దాసీలుగా అవుతారు. లక్ష్మీ-నారాయణుల వద్ద దాస-దాసీలు కూడా ఉంటారు కదా. వారు రాజు-రాణితో పాటు ఉంటారు. ఇక్కడ మీరు మనుష్యుల నుండి దేవతలుగా అవుతారు. మీరు యాత్రలో ఉన్నారు. యాత్రను మర్చిపోతే, శివబాబాను మరియు స్వీట్ హోమ్ ను మర్చిపోతే మాయ దెబ్బ చాలా గట్టిగా తగులుతుంది. మీరు చాలా పురుషార్థం చేయాలి. వికారాల నుండి రక్షించబడి ఉండాలి. ఇక్కడ ఏ విషయమూ దాగి ఉండలేదు. శివబాబా నుండి ఏదీ దాగి ఉండలేదు. శిక్షలైతే వారికి ఇవ్వాల్సిందే.

ఫాలో ఫాదర్-మదర్ (తల్లిదండ్రులను అనుసరించండి)... అని అనడం జరుగుతుంది. తండ్రి ఇలా ఏమైనా చేస్తారా. బాబా వద్దకు ఎంతోమంది వస్తారు, వారి మాటల ద్వారానే వారు పతితులు అన్నది తెలిసిపోతుంది. అతి కష్టం మీద పవిత్రులుగా ఉంటారు. అనుమానం వస్తుంది, మళ్ళీ మురళిలో అర్థం చేయించవలసి వస్తుంది. ఇలా దాచి పెట్టేవారు ఎంతోమంది ఉన్నారు. యాత్రలో వికారాలలోకి వెళ్ళడం చాలా చెడ్డది. మీరు విజయమాలలో కూర్చబడలేరు. మేము సూర్యవంశీయులుగా అవ్వాలి అని భావించినట్లయితే యాత్రలో నడుస్తూ ఎప్పుడూ అపవిత్రంగా అవ్వకూడదు. యాత్రలో ఉన్నాము - ఇది పిల్లలు మర్చిపోతూ ఉంటారు. కొందరు రోజంతటిలో ఒక గంట, అర గంట కూడా స్మృతి చేయరు. బాబా స్మృతిలో ఉండడం చాలా కష్టము. మళ్ళీ రాయల్ వంశంలోకి వచ్చి దాస-దాసీ పదవిని పొందుతారు. పురుషార్థం చేసి మాతా-పితల సింహాసనాధికారులుగా అయ్యి చూపించండి. అతడు కుపుత్రుడు, మంచి రీతిలో

నడుచుకోలేరు అని తండ్రి అంటారు. బ్రాహ్మణులైన మీరు యాత్రలో ఉన్నారు, ఒకవేళ ఏదైనా ఇలాంటి నడవడిక కారణంగా కులానికి కళంకం తీసుకొచ్చినట్లయితే చాలా శిక్షలను అనుభవిస్తారు. జన్మ-జన్మాంతరాలు గర్భ జైలు పక్షులుగా అవుతారు. ఈ సమయంలో మనుష్యులందరూ జైలు పక్షులుగా ఉన్నారు. ఘడియ-ఘడియ శిక్షలు అనుభవిస్తారు. మీరైతే ఇప్పుడు గర్భ మహల్ లోకి వెళ్ళాలి. మరి ఎంత కష్టపడాలి! మీరు ఎక్కడ కూర్చున్నా కానీ, రైలులో ఉన్నా లేకపోతే మీరు ఎక్కడైనా యాత్రలో ఉన్నా, స్మృతిలో ఉండాలి. మేము నారాయణుడిని లేక లక్ష్మిని వరిస్తాము - అనైతే అందరూ అంటారు. మరి అలా తయారై చూపించండి. పదవి పొందకపోతే ఇక ఏమి చేసినట్లు. బాబా అప్రమత్తం చేస్తారు. బాబా వద్దకు వచ్చినప్పుడు బాబా మంచి రీతిలో నవ్విస్తారు-ఆహ్లాదపరుస్తారు. మోహపు పురుగులు కొందరు ఎలా ఉన్నారంటే కోతుల వలె ఉన్నారు. మిత్ర-సంబంధీకులు మొదలైన వారి నుండి బుద్ధియోగం తెగనే తెగదు. ఎవరైతే అపవిత్రంగా అవుతారో, వారు ఈ విధంగా రాస్తారు కూడా - బాబా, మేము ఓడిపోయాము, కామము అనే మురికి గుంటలో పడిపోయాము. వారు ముక్కలు-ముక్కలుగా అయిపోతారు. బాబా అప్రమత్తం చేస్తూ ఉంటారు - మీరు యాత్రలో ఉన్నారు. ఇక్కడ కామ వికారము ఉండకూడదు. లేకపోతే చాలా దుఃఖితులుగా అవుతారు. తండ్రి నుండి వైకుంఠ వారసత్వం తీసుకోవాలంటే ఇలా పొరపాటున కూడా మీ సర్వనాశనము చేసుకోవద్దు. కామము మహాశత్రువు. అది ఆదిమధ్యాంతాలు దుఃఖము ఇచ్చేటువంటిది. మృత్యు లోకములో ఆదిమధ్యాంతాలు అందరూ దుఃఖాన్ని అనుభవిస్తూ ఉంటారు. సత్యయుగాన్ని అమరలోకము అని అంటారు. అమరనాథుడైన శివబాబా నుండి కథను వినడం ద్వారా రాజ్యాధికారం లభిస్తుంది. వృద్ధులు మరియు కన్యలు వికారాల నుండి సురక్షితంగా ఉన్నారు, వైధవ్యం కలవారు కూడా ఎంతో భాగ్యశాలులు. పతులకే పతి శివబాబా. ఈశ్వరీయ పాఠశాలకు వచ్చి మురళిని విన్నట్లయితే కొత్త-కొత్త విషయాలను వింటారు. అనంతమైన తండ్రి స్వర్గానికి, పవిత్ర ప్రపంచానికి యజమానులుగా తయారుచేస్తారు కావున వెంటనే పవిత్రంగా అవ్వాలి కదా. గుటకలు మింగుతూ, విషం తాగుతూ ఉన్నట్లయితే ధారణ జరుగదు. ఇందుకు బంగారు పాత్ర కావాలి. తండ్రి నిరహంకారిగా అయ్యి పతిత ప్రపంచంలోకి రావాల్సి వచ్చింది. నా గురించి కేవలం పిల్లలకు మాత్రమే తెలుసు. వారిలో కూడా మాయ కొందరిని ముక్కుతో పట్టుకొని పడేస్తుంది. వారు గౌరవించరు. ఓహో, భగవంతుడు మనల్ని చదివిస్తున్నారు! మనం ఎంత సౌభాగ్యశాలులము! బాబా ఎంత సాధారణ తనువులో కూర్చున్నారు! పిల్లలైన మీరు కూడా నిరహంకారులుగా అవ్వాలి. వారు ఉన్నారే నిరాకారుడు, దేహ అహంకారము వారికి ఉండజాలదు. మీరు కూడా నిరహంకారులుగా అవ్వండి. మీరు మరణిస్తే మీకు సంబంధించినంత వరకు ప్రపంచం మరణించినట్లే. ఇప్పుడు మనం బాబా వద్దకు వెళ్ళాలి. ఈ స్మశానవాటికను ఏమి గుర్తు చేసుకుంటాము. మీతో మీరు ఇలాంటి మాటలు మాట్లాడుకుంటూ ఉన్నట్లయితే సంతోషపు పాదరసము పైకి ఎక్కుతుంది మరియు సదా ప్రఫుల్లితంగా ఉంటారు.

బాబాతో పాటు మనం యాత్రలో ఉన్నాము. బాబా తీసుకువెళ్ళడానికి వచ్చారు. మాయ ఎక్కడా చెవులు కోయకుండా చూసుకోండి. అలాగైతే వింటూ ఉన్నప్పటికీ కూడా ధారణ జరుగదు. సంతోషము పాదరసంలా పైకి ఎక్కదు. అనేకులకు దానం చేసినట్లయితే అనేకుల ఆశీర్వాదము లభిస్తుంది. జ్ఞాన మార్గంలో అందరితో చాలా మధురంగా ఉండాలి. ఉప్పునీటిలా అవ్వరాదు. వికారీ సంబంధాలతో మరియు దైవీ సంబంధాలతో సంబంధాన్ని నిర్వర్తించాలి. ఇరువైపుల వారితో స్నేహీలుగా అవ్వాలి. తండ్రి కూడా తమ సుపుత్రులైన పిల్లలను చూసి సంతోషిస్తారు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఇప్పుడు మనం యాత్రలో ఉన్నాము, కావున చాలా సంభాళించుకుంటూ నడుచుకోవాలి. తప్పకుండా పవిత్రంగా ఉండాలి.

2. తండ్రి సమానంగా నిరహంకారిగా అవ్వాలి. మనం బాబా వద్దకు వెళ్ళాలి కావున అందరి పట్ల మమకారాన్ని తొలగించాలి. మీతో మీరు మాట్లాడుకుంటూ ప్రఫుల్లితముగా ఉండాలి.

వరదానము:- ‘‘చేయించేవారు చేయిస్తున్నారు’’, ఈ స్మృతి ద్వారా నిమిత్తులుగా అయ్యి ప్రతి కర్మ చేసే నిశ్చింతా చక్రవర్తి భవ

నడిపించేవారు నడిపిస్తున్నారు, చేయించేవారు చేయిస్తున్నారు - ఈ స్మృతి ద్వారా నిమిత్తులుగా అయ్యి

ప్రతి కర్మ చేస్తూ వెళ్ళినట్లయితే నిశ్చింతా చక్రవర్తులుగా ఉంటారు. ''నేను చేస్తున్నాను'' - ఈ భానం వచ్చిందంటే నిశ్చింతగా ఉండలేరు. కానీ తండ్రి ద్వారా నిమిత్తంగా చేయబడ్డాను - ఈ స్మృతి నిశ్చింతతను మరియు నిశ్చింత జీవితాన్ని అనుభవం చేయిస్తుంది. రేపు ఏమవుతుంది, ఆ చింత కూడా ఉండదు. వారికి - ఏదైతే జరుగుతుందో అది మంచిది మరియు ఏదైతే జరగనున్నదో అది ఇంకా మంచిది, ఎందుకంటే చేయించేవారు అతి మంచి వారు అన్న నిశ్చయము ఉంటుంది.

స్లోగన్:- మీ శాంతి మరియు సుఖం యొక్క వైబ్రేషన్ల ద్వారా ప్రతి ఒక్కరికీ సుఖము-ప్రశాంతతల అనుభూతిని చేయించండి అప్పుడు సత్యమైన సేవాధారులు అని పిలవబడతారు.